Visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి

గురువారం, 05 సెప్టెంబర్ 2024

పేజీలు: 06





# బాన్సువాడ లో

# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన.

కామారెడ్డి బ్యూరో, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

బుధవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ బాన్సువాడ పట్టణంలో పర్యటించి సబ్ కలెక్టర్ ఆఫీస్ లో బాన్సువాడ డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారానే చేపట్టిన పాఠశాల అభివృద్ధి పనులను పరిశీలించారు. అనంతరం పదవ తరగతి గదిని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి ప్రభుత్వం మీరు శ్రద్ధగా చదువుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించిందని, 10 వ తరగతి ఫలితాల్లో 100% రిజల్ట్ తో 10/10 జిపి సాధించాలని సూచించారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల పాఠశాలను సందర్శించి విద్యార్థులు చదువుల చురుగ్గా ఉండేలా బోధన జరగాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని, ఎల్లప్పుడూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు హాస్టల్ వెల్ఫేర్ అధికారిని ఆదేశించారు. పోటీ ప్రపంచంతో పోటీపడేలా క్రమశిక్షణతో చదవాలని విద్యార్థినిలకు సూచించారు.అనంతరం బాన్సువాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషెంట్ రిజిస్టర్ ను పరిశీలించారు. స్కానింగ్ రూమ్, ప్రసూతిగది ని పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్యసేవలపై పై రోగులతో ఆరా తీశారు. అదిక వర్షాల వలన సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తంగా ఉండి జ్వరంతో ఆస్పత్రి వచ్చే ప్రతి ఒక్కరికి రాపిడ్ ఫీవర్ టెస్ట్ నిర్వహించి అవసరమైతే ఎలీసా టెస్ట్ చేసి నిర్ధారణ అయితే వెంటనే డెంగీ ట్రీట్మెంట్ అందించాలని అన్నారు. ఆస్పత్రిలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్స్పైరీ అయిన మందులను ఎట్టిపరిస్థితుల్లో వాడకూడదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ ను ఆదేశించారు. తరువాత మండల లెవెల్ స్టాక్ పాయింట్ ను సందర్శించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాక్ వివరాలు మాన్యువల్ గా మరియు ఆన్లైన్లో ఒకే విధంగా ఉండేలా చూసుకోవాలని ఇన్చార్జిని ఆదేశించారు. అనంతరం కల్కి చెరువును సందర్శించి చెరువు నిర్వహణ సక్రమంగా చేయాలని, వర్షాలతో కొంచెం చెడిపోయిన వాకింగ్ ట్రాక్ ను సరిచేయాలని, చెరువు కట్ట పైన సందర్శకులు సౌకర్యవంతంగా కూర్చొని చెరువు అందాలను వీక్షించేలా ఏర్పాటు చేయాలని, పార్కులో పిచ్చి మొక్కలను తొలగించి ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని, పట్టణ ప్రజలకు ఆహ్లాదం పంచేలా సుందరంగా ఉంచాలని బాన్సువాడ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో బాన్సువాడ డివిజన్ మరియు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించి అధిక వర్షాల వలన ప్రజలకు ఇబ్బంది కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ., వరదలతో దెబ్బతిన్న వంతెనలు కాజ్ వేలు, లో లెవెల్ వంతెనలు మరియు రహదారులను పరిశీలించి దెబ్బతిన్న వాటి మరమ్మత్తు కొరకు వెంటనే నివేదికలు పంపించాలని ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ ఇంజనీర్లను ఆదేశించారు. వర్షాల వలన భూమి చిత్తడిగా మారి, నీరు నిలువ ఉండి దోమలు పెరిగి మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులను వ్యాపింపచేస్తాయి కాబట్టి గ్రామాలు




సబ్ కలెక్టర్ కార్యాలయంలో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్న కలెక్టర్



బాన్సువాడ ట్రైబల్ వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతున్న దృశ్యం.

## జీపీ భవనాన్ని త్వరగా పూర్తి చేయాలి

గాంధారి,సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

అసంపూర్తిగా ఉన్న జీపీ భవనాన్ని త్వరితగతిన పూర్తి చేయాలనీ డిఎల్పిఓ సురేందర్ ఆదేశించారు.బుధవారం ఆయన గాంధారి మండలం సర్వాపూర్ గ్రామంలోని నిర్మాణంలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాన్ని సందర్శించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జీపీ భవనాన్ని పూర్తి చేసి పరిపాలన సౌలభ్యం కొరకు అందుబాటులోకి తేవాలన్నారు. నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టాలన్నారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అన్నారు. చాలా కాలంగా గ్రామంలో ఉన్న నీటి నిల్వ సమస్యను పరిష్కరించారు.ఆయన వెంట ఎంపీడీఓ రాజేశ్వర్, తహసీల్దార్ సతీష్ రెడ్డి, స్థానిక నాయకులు మనోహర్ రావు తదితరులు ఉన్నారు.



## పంట నష్టం వివరాలను సేకరించిన వ్యవసాయ అధికారులు

బిక్కనూర్, సెప్టెంబర్ 04, సూర్య మెజర్ న్యూస్



గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగి దెబ్బతిన్న పంటలను మండల వ్యవసాయ అధికారిని రాధారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించారు. మండలంలోని కాచాపూర్ గ్రామ శివారులో నీట మునిగిన పంటలను పరిశీలించి 35 ఎకరాల వరి పంట నీట మునిగిందని, వరి పంటతో పాటు కూరగాయల పంటలు భారీ వర్షాలకు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించి జిల్లా వ్యవసాయ అధికారులకు నివేదిక సమర్పిస్తామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

# బాన్సువాడ లో జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

( మొదటి పేజీ తరువాయి )



యం సి హెచ్ ఆసుపత్రిలో సందర్శిస్తున్న దృశ్యం.



జడ్పీ హై స్కూల్ లో టాయిలెట్స్ ని పరిశీలిస్తున్న దృశ్యం.

మరియు మున్సిపాలిటీలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగా నిర్వహించి నీరు నిలువ ఉండకుండా చూడాలని, ఆయిల్ బాల్స్ వేయాలని, స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, డ్రైనేజీలను శుభ్రం చేయాలని పంచాయతీ మరియు మున్సిపల్ అధికారులను ఆదేశించారు. అధిక వర్షాలతో వంగిన విద్యుత్ స్తంభాలను, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను, లూస్ అయిన విద్యుత్ వైర్లను సరి చేయాలని విద్యుత్ శాఖ అధికారుల ఆదేశించారు. ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా తక్షణమే స్పందించి వైద్య సేవలు అందించాలని, అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. చెరువులు, కుంటలు పరిశీలించి అవసరమైన మరమ్మత్తు పనులు చేపట్టాలని, పోచారం ప్రాజెక్టు నుంచి నీటిని వదిలేటప్పుడు కింది గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులు గ్రామీణ ప్రాంతాల్లో, మున్సిపల్ ఇంజనీర్ల మున్సిపాలిటీలో త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, వాటర్ ట్యాంకులను శుభ్రం చేయించాలని, క్లోరినేషన్ చేయాలని, కాచి చల్లార్చిన నీటిని ప్రజలు తాగేలా విస్తృతంగా ప్రచారం కల్పించాలని ఆర్డబ్ల్యూఎస్, అండ్ పబ్లిక్ హెల్త్ అధికారులు ఆదేశించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న మరియు కూలిపోయిన ఇండ్ల వివరాలను సేకరించి నివేదిక అందించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి కొప్పిశెట్టి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాంసాగర్ గేట్లను తెరిచిన ఎమ్మెల్యే, రాష్ట్ర ఆగ్రో చైర్మన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్







భారీ వర్షాలతో మంజీరా నదికి పెద్ద ఎత్తున వరద వచ్చి నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో బుధవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజు వరద గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులతో తో కలిసి ప్రాజెక్టు వద్ద గంగమ్మ కు పూజలు చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు లోకి వస్తున్న, దిగువన విడుదల అవుతున్న వరద నీటి వివరాలను పోచారంకి ఇరిగేషన్ అధికారులు వివరించారు. ఈ సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ., రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నిజాంసాగర్ ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. భారీ వర్షాల కారణంగా నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 18,000 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వచ్చి చేరుతున్న నేపథ్యంలో పూర్తి స్థాయి నీటి మట్టం 1405.00 అడుగులుగాను ప్రస్తుతం 1403.45 అడుగుల నీరు నిల్వ ఉందని, పూర్తి స్థాయి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు కాగా ప్రస్తుతం 15.9 టీఎంసీల నీరు నిల్వ ఉందని తెలిపారు. నిజాంసాగర్ ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువన మంజీరా నదిలోకి నీటిని వదులుతున్నందున మంజీరా నది పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# పారిశుధ్య పనులను తనిఖీ చేసిన జిల్లా అధికారులు

రాజంపేట, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్



రాజంపేట మండల కేంద్రంలో జిల్లా అధికారులు డిపిఒ శ్రీనివాసులు, డి ఎల్ పి ఓ శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా రాజంపేట గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., గ్రామాల్లో ప్రజలు రోగాల భారిన పడకుండా చెత్తాచెదారాన్ని వ్యాధులు రాకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శి అశోక్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ రఘురాం, పంచాయతీ కార్యదర్శి అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# సొసైటీ చైర్మన్ అనారోగ్యంతో మృతి.

బీర్కూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్



బీర్కూరు మండలంలోని బైరాపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ గౌడ్ బుధవారం మృతి చెందారు. గత కొన్ని రోజులుగా ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్నారని కుటుంబ సభ్యులు హైదరాబాదు లోని నిమ్స్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు స్థానిక నాయకులు తెలిపారు. ఆయన మృతి పట్ల బీర్కూరు మండల నాయకులు, బైరాపూర్ గ్రామస్తులు కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

# మానవత్వం చాటుకున్న యువకుడు

మాక్లూర్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04



మాక్లూర్ మండలం చిక్లీ గ్రామానికి చెందిన ర్యాపని గంగారాం పెంకుటిల్లు భారీ వర్షాలకు కూలిపోవడం జరిగింది. గ్రామానికి చెందిన కొంపల్లి సాయికుమార్ గౌడ్ విషయం తెలుసుకొని ఇల్లు కూలి పోయిన బాధితులకు నెలకు సరిపడ నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. యువకున్ని పలువురు గ్రామస్తులు అభినందించారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేస్తానని యువకుడు సాయికుమార్ గౌడ్ తెలిపారు.

# గోదావరి నది ఉధృతను పరిశీలించిన ట్రేని ఐపిఎస్

రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04

గత రెండు మూడు రోజుల నుంచి కురుస్తున్నటువంటి వర్షాలకు గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న తీరాన్ని నిజామాబాద్ ట్రైనింగ్ ఐపిఎస్ సంకేత్ కుమార్ పరిశీలించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తున్న తీరాన్ని ఆయన పరిశీలించి, ఆయకట్టు మరియు నది పరివాహక ప్రాంత శివారులో ఉన్నటువంటి ప్రజలను అప్రమత్తం చేసినట్లు తెలిపారు. మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతాలైన బాబ్లీ, విష్ణుపురి గేట్లను మరియు మంజీర నదిపై ఉన్నటువంటి నిజాంసాగర్ గేట్లను లేపడంతో భారీ ఎత్తున వరదనీరు చేరడంతో గోదావరి నది నిండుకుండ లాగా ప్రవహిస్తూ, దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీలోకి రెండు లక్షల 90 వేలకు పైగా క్యూసెక్కులపైగా వరద నీరు చేరుతుందని తెలిపారు. మహారాష్ట్ర- తెలంగాణ ప్రాంత ప్రజలకు రాకపోకలను నిలిపివేసినట్లు తెలిపారు. బ్రిడ్జి పై నుండి కూడా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉండడంతో రాకపోకలను నిలిపివేయడంతో, పాటు కందకుర్తి ప్రాంత ప్రజలను కూడా అప్రమత్తం చేసినట్లు అధికారులు తెలిపారు. ఆయన వెంట తాహసిల్దారు శ్రావణ్ కుమార్, ఎంపిడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## వర్షాల నష్టపోయిన

## బాధితులను గుర్తించిన కాంగ్రెస్ నాయకులు.

**రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04**



రాజంపేట మండలంలోని పలు గ్రామాలలో వర్షాల కారణంగా నష్టపోయిన వాటిని గుర్తించడం జరిగింది. తాండలకు వెళ్ళే రోడ్డు మార్గాలలో బ్రిడ్జిలు కుంగిపోవడం జరిగిందని, అలాగే ప్రతి గ్రామంలో స్కూల్ భవనాలను సందర్శించడం జరిగింది. ప్రతి గ్రామంలో స్కూల్ లో పిల్లలకి మౌళిక వసతులు లేక ఇబ్బంది పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు, స్కూల్ యాజమాన్యం మా దృష్టికి తీసుక రావడం జరిగిందని, ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటికి వెంటనే పరిష్కారం అయ్యే విదంగా చూస్తామని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, ఉపాధ్యక్షులు భీమరి శ్యామయ్య, మాశెట్టి శ్రీధర్, బన్సీలాల్,ఎస్ టి సెల్ అధ్యక్షులు దేవీసింగ్ డివిజన్ అధ్యక్షులు మదన్ లాల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయగౌడ్,మండల యూత్ ఉపాధ్యక్షులు బాలరాజ్, గ్రామ అధ్యక్షులు, శ్రీనివాస్ రెడ్డి, గణేష్ నాయక్, నరేందర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలపై కిసాన్ సంగ్ పోరాటం

**గాంధారి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04**

రైతు సమస్యలపై భారతీయ కిసాన్ సంగ్ సంఘటీత పోరాటం చేస్తుందని రైతు సంఘం ప్రతినిధులు తెలిపారు. బుధవారం గాంధారి మండల కేంద్రంలోని భోగేశ్వర ఆలయంలో మండల రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సుమారు 12 గ్రామాలకు చెందిన 60 మంది రైతు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా రైతు సమస్యలపై చర్చించారు. రాష్టంలో పార్టీలకు అతితంగా పోరాటం చేయాలనీ తీర్మానించారు. ముఖ్యంగా రైతు రుణమాఫీ, రైతు బంధు, రెవిన్యూ సమస్యలు, పంటపొలాలలో కోతుల బెడదా, అటవీ పందుల సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై మాట్లాడారు. అదేవిదంగా వర్షాకాలంలో దెబ్బ తిన్న పంటపొలాలను సందర్శించి నష్ట నివేదికను తయారు చేసి వ్యవసాయ అధికారులకు అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ప్రత్యేకంగా ప్రతి రైతుకు సంబందించిన వ్యవసాయ భూములను సందర్శించి రైతులతో రైతు సంఘం ప్రతినిధులు ఫోటోలు దిగి భద్రపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా భారతీయ కిసాన్ సంగ్ ప్రతినిధులు లొంక వెంకట్ రెడ్డి, కోమిరెడ్డి, అంజన్న, ఆనంద్ రావు, విట్టల్ రెడ్డి తో పాటు గాంధారి మండల రైతు సంఘ సమావేశం నిర్వాహకులు శంకర్ రావు, మాధవ్ రావు, గంగ కిషన్, శేఖర్, దత్తు రావు, రాజు, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## గురుకుల మహిళ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్

**సదాశివనగర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు విద్యా సంవత్సరం 2024-25 లో డిగ్రీ మొదటి సంవత్సరానికి గాను మిగిలిపోయిన సీట్లకు సెప్టెంబర్5,6వ తేదీలలో స్పాట్ అడ్మిషన్లు జరుగునని ప్రిన్సిపల్ డాక్టర్ సి.శోభారాణి పత్రికా ప్రకటనలో తెలిపారు. బీఎస్సీ, బీకాం, బిఏ లకు సంబంధించిన వివిధ గ్రూపుల్లో చేరుటకై వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

# నీట మునిగిపోయిన పంటలను, గోదావరి నదిని పరిశీలించిన ఎమ్మెల్యే

- భారీగా చేరుతున్న వరద నీరు
- రైతులు ఆందోళన చెందవద్దు

**రెంజల్, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04**



గత రెండు మూడు రోజుల నుండి కురుస్తున్నటువంటి భారీ వర్షాలకు నీట మునిగిపోయినటువంటి పంట పొలాలను మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. రెంజల్ మండలంలోని కందకుర్తి త్రివేణి సంగమ



గోదావరి ఉధృతంగా నిండుకుండలాగా ప్రవహిస్తున్న నది తీరాన్ని ఎమ్మెల్యే పరిశీలించారు. నదీ పరివాక ప్రాంతంలో నీట మునిగిపోయిన పంటలను పరిశీలించి, అధికారులకు అంచన వేయాలని ఎమ్మెల్యే సూచించారు. రైతులు ఆందోళనకు గురికా వద్దన్నారు. మహారాష్ట్రలోని విష్ణుపురి, బాబ్లీ ప్రాజెక్టుల నుండి భారీ ఎత్తున గోదావరిలోకి వరద నీరు చేరడంతో నదిపై ఉన్న బ్రిడ్జిని తాకుతూ నిండుకుండల ప్రవహిస్తూ, చుట్టుపక్కల ఉన్న పంట పొలాలు నీట మునిగిపోయాయని రైతులు ఆందోళనకు గురికా వద్దన్నారు. దిగువ ప్రాంతమైనటువంటి ఎస్సారెస్పీలోకి 2,90,000 క్యూసెక్కుల వరదనీరు చేరుతుందని, అధికారులకు అంచన ప్రకారం మేరకు దిగువ ప్రాంతానికి మూడు లక్షలకు పైగా క్యూసెక్కుల వరద నీరును విడుదల చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అధికారులు సూచనలను చేపట్టాలని సూచించారు. అధికారులు స్థానికంగా ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికను ఉన్నతాధికారులకు అందించాలని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో వర్షాలను ఎటువంటి ప్రాణ నష్టం లేదని, అక్కడక్కడ సల్పంగ వరద నీటిలో పంటలు మునిగిపోయే అన్నారు. ఆయన వెంట మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్, తాసిల్దార్ శ్రవణ్ కుమార్, ఎంపీడీవో శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్బిన్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, మాజీ సర్పంచ్ కలీం, కాంగ్రెస్ జిల్లా మండల నాయకులు అంతిరెడ్డి రాజిరెడ్డి, జావీదోద్దీన్, సాయ రెడ్డి, సాయిబాబా గౌడ్, గయాసుద్దీన్, లచ్చువార్ నితిన్, గంగా కృష్ణ, ఎంఎల్ రాజు, కార్తీక్,సాయగౌడ్, సురేష్, రవి, కిరణ్, రాకేష్, గంగారాం, అనిల్, పురఖాన్, సల్మాన్, సలీం, అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వినాయక ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి: సీఐ



**బిక్కనూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్**

వినాయక చవితి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్, ఎస్సై సాయికుమార్ లు మండప నిర్వాహకులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో వినాయక మండప నిర్వాహకులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ., మండలంలోని అన్ని గ్రామాల వినాయక మండపనివాకులు విగ్రహ ప్రతిష్టకు అనుమతి తీసుకోవాలని, అలాగే వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ విషయంలో విద్యుత్ సిబ్బందికి సహకారం అందించాలని సూచించారు. వినాయక మండపాల వద్ద డీజే లకు అనుమతి లేదని, ఎవరైనా డీజే లను ఉపయోగిస్తే వాటిని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. నవరాత్రులను భక్తిశ్రద్ధలతో ఎవరికి ఇబ్బంది కలగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, వినాయక మండప నిర్వాహకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పోషణ మహోత్సవ కార్యక్రమం.

**బీర్కూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్ :** బీర్కూరు మండల కేంద్రంలోని బైరాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో బుధవారం పోషణ మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఐదేళ్ల లోపు చిన్నారులకు ఎత్తుకు తగ్గ బరువు మరియు ప్రతి ఒక్క పిల్లాడి ఎత్తులను పరీక్షించారు. బరువు తక్కువ ఉన్న పిల్లల్ని గుర్తించి అదనపు ఆహారం ఇవ్వాలని ఎం హెల్ హెచ్ పి ప్రీతి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పాలకులు మారిన వెంకటపూర్ రోడ్డు మారేనా .?

## ప్రతి సంవత్సరం యువకులు శ్రమదానంతో మట్టి రోడ్డును బాగు చేసుకుంటారు





ఎల్లారెడ్డి, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

ఎల్లారెడ్డి మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి గల ప్రధాన రహదారి మూడు రోజుల నుంచి కురుస్తున్న బారి వర్షాలకు బురదమయంగా మారింది, పెద్దపెద్ద గుంత లాగా మారి రాక పోకలకు రైతులు గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు, వాహన దారుల వేతలు దేవుడెరుగు మట్టి రోడ్డు పై ఏర్పడ్డ గుంతలలోవర్షపు నీరు నిండడంతో అవస్థలు, వర్ణనాతితం, స్కూల్ విద్యార్థులకు స్కూల్ బస్సు ఊర్లోకి రాకుండా పోతుంది. పాలకులు మారిన ప్రభుత్వాలు మారినా వెంకటాపూర్ గ్రామ రోడ్డు అస్తవ్యస్తంగానే ఉంటుంది అని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు ఇప్పుడు ఉన్న పాలకులు వెంకటాపూర్ గ్రామం కు దయ తలచి గ్రామానికి శాశ్వత రోడ్డు మార్గం ఏర్పాటు చేయగలరని. నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఒక్కసారి వెంకటాపూర్ గ్రామన్ని సందర్శిస్తారని గ్రామస్తులు, యువకులు కళ్ళలో వత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. మట్టి రోడ్డు పరిస్థితిని గమనించి వెంకటాపూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ శివప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు శ్రమదానం లో భాగంగా బుధవారం ముందుకు వచ్చి గడ్డపారలు, పారలు, గుల్లలు చేతబట్టి గుంతలలో నిల్వ ఉన్న నీరును తీసివేసి ఆ గుంతలలో మొరం పోసి నడిచిపోయే విధంగా, తయారు చేసుకున్నారు. ఈ శ్రమదానంలో పాల్గొన్న యువకులు మహేందర్, శివ, రవీందర్, రవికుమార్, ప్రశాంత్ పాల్గొన్నారు.

# నీటి ఎద్దడిని తీర్చిన గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది





బిచ్కుంద, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

గత వారం రోజుల నుండి జుక్కల్ నియోజకవర్గానికి చెందిన మిషన్ భగీరథ మంచినీటి సరఫరా పైపులైన్ లీకేజీల కారణంగా నెలకొన్న నీటి ఎద్దడి లో భాగంగా బిచ్కుంద మండల కేంద్రంలో స్థానిక గ్రామపంచాయతీ పరిధిలో పలు వార్డుల్లో నీటి ఎద్దడి తీవ్ర తరమైన నేపథ్యంలో గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ మరియు సిబ్బంది ఆధ్వర్యంలో తాత్కాలికంగా నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. తాత్కాలిక ఏర్పాట్లలో భాగంగా 4 మరియు 5వ వార్డులో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడి కి గాను ప్రత్యామ్నాయ ఏర్పాటుగా ట్యాంకరు ద్వారా నీటిని సరఫరా చేయడంతో పాటు సదరు వార్డుల పరిధిలోకి వచ్చే స్థానిక అన్నదమ్ముల చెరువు సమీపంలో గల గ్రామపంచాయతీ కి చెందిన బోరు బావి నుండి ప్రత్యేకంగా విద్యుత్తు లైన్ తో కూడిన మోటారు బిగించి పైప్లైన్ ద్వారా నీతి సరఫరాకు గాను ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. ఈ నీటి ఎద్దడి నివారణ చర్యలు భాగంగా స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో గ్రామ పంచాయతీ సిబ్బంది అయినటువంటి కరోబార్ వీరేశం మరియు సహచర సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నాగిరెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ లో శాంతి కమిటీ సమావేశం.

- గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి.
- ఎల్లారెడ్డి సీఐ రవీందర్ నాయక్.



నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని ఎల్లారెడ్డి సీఐ రవీంద్ర నాయక్ ప్రజలను కోరారు. నాగిరెడ్డి పేట పోలీస్ స్టేషన్ లో బుదవారం హిందూమత పెద్దలు, ముస్లిం మతపెద్దలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహకులతో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐ రవీంద్ర నాయక్ హజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., గణేష్ పండగ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు ఉత్సవాలను శాంతియుతంగా జరుపు కోవాలన్నారు. ఏ పండుగ వచ్చినా కలిసి మిలిసి సోదరభావంతో జరుపు కోవాలని సూచించారు. ఏవరైన అశాంతి సృష్టించే ప్రయత్నం చేసిన అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ నాయక్, ఎంపీ డీవో ప్రభాకర్ చారి, ఎస్సై మల్లారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల గణేష్ మండపాల నిర్వాహకులు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి జ్వర సర్వేను ప్రారంభించిన ఆశా కార్యకర్తలు

బిక్కనూర్, సెప్టెంబర్ 04, సూర్య మెజర్ న్యూస్



భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలను అప్రమత్తం చేసేందుకు బుధవారం మండలంలోని అన్ని గ్రామాలలో ఆశా కార్యకర్తలు ఇంటింటి జ్వర సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంట్లో వివరాలు అడుగుతూ, ఎవరికైనా జ్వర లక్షణాలు ఉంటే వారి వివరాలు సేకరిస్తూ జ్వర లక్షణాలు ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రికి పంపించారు. ఈ సందర్భంగా డెంగ్యూ మలేరియా లాంటి ప్రమాదకర వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, జ్వర లక్షణాలు ఉంటే సమీప ఆరోగ్య ఉప కేంద్రంలో ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆయుష్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి.

భీమ్‌గల్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్



భీమ్‌గల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న హెూమియో ఆసుపత్రి ద్వారా అందజేస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హెూమియో వైద్యురాలు శ్రీలేఖ తెలిపారు. బుధవారం భీమ్‌గల్ ప్రభుత్వ ఆసుపత్రి లో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ., ఆయుష్ ద్వారా అందజేస్తున్న మందులు మంచి ఫలితాలు అందజేస్తాయని అన్నారు. వయసుతో పాటు వచ్చే ఆరోగ్య సమస్యలకు హెూమియో ద్వారా చక్కని ఫలితం దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ వైద్య శిబిరం లో రక్తపోటు, మధుమేహం, మోకాళ్ళ నొప్పులు తదితర సమస్యలు గల వారికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. రోగులకు ఉచితంగా హెూమియో మందులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు అజయ్ పవర్, జిల్లా ఓపీఎం వందన, ఫార్మాసిస్ట్ బాబురావు, ఎస్ ఎన్వో సుజాత ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# సాయి నగర్ కాలనీ యూత్ తరపున ఆర్థిక సహాయం

బోధన్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

మొన్న జరిగిన సిలిండర్ పేలుడు సంఘటనలో భాగంగా సాలూర సాయినగర్ కాలనీ యూత్ తరుపున బుధువారం వారికీ పరామర్శించి నిత్యావసర వస్తువులు మరియు గాయాలు అయిన సురేష్ అనే యువకునికి అర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సాలూర పెద్దలు సంజీవ్ మాట్లాడుతూ., తమ సర్వం కోల్పోయి రోడ్డు నా పడ్డ నిరుపేద కుటుంబని కి మేము ఉన్నాము అనీ ముదిరాజ్ యువ సైన్యం వారి ఆర్థిక సహాయం అభినందనీయం అని, అదేవిదంగా సాయి నగర్ యువత ఎప్పుడూ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా ఉండి ఆ రోజు సంఘటన సమయములో తమదైన సహాయ సహకారములు అందించిన యువత రేపటి తరానికీ ఆదర్శం అని, ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. ఇలాగే ప్రతి ఒక్కరు తమ వంతుగా మానవతా దృక్పథాన్ని చాటాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సవిత సంజీవ్, మాజీ వార్డు మెంబర్ రాజు, మాజీ ఉప సర్పంచ్ డిస్కో సాయిలు, ఫతేపూర్ మాజీ సర్పంచ్ అమీర్, గ్రామ పెద్దలు కేజీ గంగారాం మరియు దాతలు యువకులు పాల్గొన్నారు.



## రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దు

గాంధారి,సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04



రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రైతు రుణమాఫీ ప్రకటించగా, రుణమాఫీ కానీ రైతులు ఆందోళన చెందవద్దని ఎల్లారెడ్డి డివిజన్ వ్యవసాయ అధికారి లక్ష్మి ప్రసన్న తెలిపారు. బుధవారం గాంధారి మండల కేంద్రంతో పాటు పొతంగల్ కలాన్, సర్వాపూర్, రాంపూర్ గడ్డ గ్రామాలలో రుణమాఫీ కానీ రైతులతో మాట్లాడారు. రేషన్ కార్డు లేని రుణమాఫీ కానీ రైతుల వివరాలు తెలుసుకొని, నిర్ధారణ చేసి అర్హులైన రైతుల వివరాలు యాప్ లో నమోదు చేస్తామని అన్నారు. రైతులతో ఫోటో దిగి, నిర్ధారణ చేసి వ్యవసాయ అధికారుల ధ్రువీకరణ పత్రాన్ని యాప్ లో పొందుపర్చడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తిన్న పంట పొలాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి ప్రాతమిక నివేదిక అందజేస్తామని ఆమె తెలిపారు.. రైతులు అదైర్య పడవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి, ఏఈఓ లు రైతులు పాల్గొన్నారు.

## న్యాక్ ద్వారా శిక్షణతో పాటు ఉపాధి.

భీమ్‌గల్, సెప్టెంబర్ 04 , సూర్య మేజర్ న్యూస్



న్యాక్ శిక్షణ సంస్థ ద్వారా అందజేస్తున్న శిక్షణతో పాటు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సీహెచ్. ప్రభుదాస్ అన్నారు. బుధవారం అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ బోధన్ నరేందర్ రాజు తో కలిసి భీమ్‌గల్ లో న్యాక్ శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. లేబర్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి శిక్షణ తదుపరి లభించే ఉపయోగం వివరించారు. న్యాక్ ద్వారా అందించే శిక్షణ అందరు ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ విభాగంలో శిక్షణ పొందిన వారికి టీ షర్ట్స్, బుక్స్, బాగ్స్ అందజేశారు. టైలరింగ్ వారికి ఆఫ్రాన్, రికార్డు బుక్స్ అందించారు. శిక్షణ పై సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమం లో న్యాక్ ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ సీహెచ్ ప్రభాకర్, న్యాక్ సెంటర్ ఇంచార్జి దిలీప్ గౌడ్, ట్రైనర్ పుష్ప, కార్మిక శాఖ సిబ్బంది గంగాధర్ , గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## ముంపు పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

బోధన్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం హంగర్గా గ్రామాలలో ముంపు పంటలను ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పరిశీలించారు. ఎస్సారెస్పీ లో నీటి నిల్వను 70 టిఎంసిలు మించకుండా నిల్వ ఉండేలా చూడాలని మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఎస్సారెస్పీ అవుట్ ఫ్లో పెంచాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు.



## గణేష్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి : డి.ఎస్.పి





రాజంపేట, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04

రాజంపేట మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో బుధవారం స్థానిక ఎస్సై పుష్ప రాజ్ శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కామారెడ్డి డిఎస్పీ నాగేశ్వర్ రావు, భిక్కనూర్ సిఐ సంపత్ కుమార్ శాంతి భద్రత విషయంలో గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని యువజన సంఘ సభ్యులకు, వినాయక మండపాల నిర్వాహకులకు తెలియజేసారు. భిక్కనూర్ సీఐ సంపత్ కుమార్ మాట్లాడుతూ., యువజన సంఘం సభ్యులు ప్రతి ఒక్కరు సామరస్యంగా నిమజ్జనం చేయాలని కోరారు. డి ఎస్ పి నాగేశ్వర్ రావు మాట్లాడుతూ., పోలీసు సిబ్బందికి సహకరించి ఎటువంటి శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలని డి ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పోలీసు సిబ్బంది, తహసిల్దార్ అనిల్ కుమార్, విద్యుత్ శాఖ ఏ ఈ మారుతి, ఎంపిడిఓ రాజేశం, గ్రామ పెద్దలు, గణేష్ మండపాల నిర్వహకులు, యువజన సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## అలీసాగర్ రిజర్వాయర్ ను సందర్శించినా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి.



ఎడపల్లి, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

రైతుల పంటలు నష్టపోకుండా నీటి పారుదల శాఖ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని బోధన్ ఎంఎల్ఏ పి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం ఎడపల్లి మండలం తానాకాలన్ రెవిన్యూ శివార్లో గల ఆలీసాగర్ ప్రాజెక్టును ఆయన సందర్శించి గేట్లను పరిశీలించారు. అలి సాగర్ రెండు గేట్లు నూ ఇరిగేషన్ శాఖ అధికారులు ఎత్తివేయడంతో నీరంతా జైతపూర్ రైతుల పంట చేనులోకి వెళ్లడంతో, జైతపూర్ రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయారు. అంతకు ముందుగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మల్కాపూర్ అమృతదార చెరువును పరిశీలించారు. ఇక్కడి నుండి కుర్నాపల్లి నుండి ముత్తకుంట రహదారిపై బాలమ్మ వాగును పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి, ఆలిసాగర్ ప్రాజెక్టు చెరువును పరిశీలించారు. ఎక్కువ ప్రాంతం వర్షపు నీరు ఉదృతంగా ఆలీసాగర్ చెరువులోకి రావడంతో మొదట ఒక గేటు ఎత్తివేయగా, నీటి ప్రవాహం జోరుగా రావడం తో రెండు గేట్లు ఎత్తివేయడం జరిగిందని ఇరిగేషన్ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి గ్రామానికి వెళ్లి రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తహేర్ భినందన్, రాష్ట్ర సహకార సంఘం అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, ఎడపల్లి మండల అధ్యక్షులు పులి శ్రీనివాసరావు, కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, నాయకులు ఎల్లయ్య యాదవ్, ఇరేటి లింగం, ఇరిగేషన్ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## మహా ధర్నాకు హైదరాబాద్ తరలి వెళ్లిన విద్యుత్ అధికారులు.



నాగిరెడ్డిపేట్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ లో బుదవారం చేపట్టిన మహా ధర్నాకు నాగిరెడ్డిపేట్ మండల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తరలి వెళ్లారు. తెలంగాణ విద్యుత్ బీసీ, ఓసీ ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించే మహా ధర్నాకు మండల విద్యుత్ సిబ్బంది తరలి వెళ్లారు. తమ న్యాయమైన కోరికలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ మనోరంజన్, లైన్ ఇన్స్ పెక్టర్ సురేందర్, విద్యుత్ సిబ్బంది తదితరులున్నారు.

## కామారెడ్డి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన రెడ్డిపేట తండా ఉపాధ్యాయుడు



కామారెడ్డి, సూర్య మేజర్ న్యూస్, సెప్టెంబర్ 04 : కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రెడ్డిపేట్ తండా లో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఉపాద్యాయుడు విట్టబోయిన అనిల్ కుమార్ జిల్లా స్థాయి లో ఉత్తమ ఉపాధ్యాయుని గా ఎంపికైనట్టు కామారెడ్డి జిల్లా విద్యాధికారి రాజు ఉత్తర్వులు జారీ చేసినట్టు, వీరికి సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవం రోజున కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ చేతుల మీదుగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలో గల మీటింగ్ హాల్ లో సన్మానించడం జరుగుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ ఒక ప్రకటన లో తెలిపారు.

# అధికారుల సేవలు అభినందనీయం

## న్యాయవాది రాజబాబు గౌడ్

బిక్కనూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్





ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన మండల అధికారుల సేవలు అభినందనీయమని, మండల కేంద్రానికి చెందిన న్యాయవాది లింగాల రాజబాబు గౌడ్ చెప్పారు. బుధవారం భారీ వర్షాల కారణంగా మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూములు నీట మునిగి అందులో నివసిస్తున్న వారు వరద నీటిలో చిక్కుకోగా, స్పందించిన ఎస్సై సాయి కుమార్, ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజు కిరణ్ రెడ్డిలు తమ ప్రాణాలను పణంగా పెట్టి 42 మందిని రక్షించడం పట్ల వారికి కృతజ్ఞతలు తెలుపుతూ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అధికారులు చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఆర్ బి యూత్ సభ్యులు రాకేష్, శ్రీనివాస్, తిరుమల్, లక్ష్మణ్, నవీన్, నర్సింగ్ రావు, కళ్యాణ్, సురేష్, చంద్రశేఖర్ గౌడ్, శరత్, రంజిత్, భరత్, రాము పెద్ద ఎత్తున యూత్ సభ్యులు ఉన్నారు.

# పోచారం ప్రాజెక్టును సందర్శించిన అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి.

నాగిరెడ్డిపేట, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్



నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం ప్రాజెక్టును బుదవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ( లోకల్ బాడీస్) శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాల కారణంగా పోచారం ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లుతుండడంతో ఆయన ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు నీటి సామర్థ్యం గురించి, ప్రాజెక్టులోకి వస్తున్న ఇన్ ఫ్లో గురించి నీటిపారుదల శాఖ ఏఈ శ్రీకాంత్ ను అడిగి తెలుసు కున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి పొంగిపొర్లు తుండంటంతో ప్రాజెక్టు వద్దకు ఎవరూ రాకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సెల్ఫీలు దిగటానికి ప్రాజెక్టు వద్ద గాని, చెరువుల వద్ద గాని ఎవరూ వెళ్ళొద్దని ఆయన కోరారు.ఆయన వెంట తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఇరిగేషన్ ఏఈ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి తదితరులున్నారు.

# ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలి.

## గణేష్ మండళ్లకు సిపి కల్మేశ్వర్ సూచన.

ఆర్మూర్ ప్రతినిధి, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

జిల్లాలో గణేష్ విగ్రహాల ఏర్పాటుకు ఆన్లైన్ ద్వారా సమాచారం అందించాలని పోలీస్ కమిషనర్ పరమేశ్వర్ ఒక ప్రకటనలో సూచించారు. సంస్కృతి సాంప్రదాయాలకు నిలయమైన పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలని అన్నారు.. నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని యువజన సంఘాల సభ్యులు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సమాచారం అందించి సహకరించాలని కోరారు. ఈనెల ఏడవ తేదీన వినాయక చవితి పండుగను పురస్క రించుకొని అన్ని గణేష్ మండల్ల వద్ద సెక్యూరిటీ ఏర్పాటు చేయడం కోసం సమాచారం అవసరమన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ లు ఆయా గ్రామాల్లోని ఆయా వీధులలో గణపతి విగ్రహాలను ఏర్పరచుకునేవారు తప్పనిసరిగా సమాచారం అందించాలని సిపి సూచించారు.



# సాంస్కృతిక కళాజాత ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

రాజంపేట, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

రాజంపేట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు, డిపిఆర్ఓ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు అదేవిధంగా 6 గ్యారంటీలు ప్రభుత్వ పథకాలపై, రైతు రుణమాఫీ, గృహజ్యోతి, వివిధ పథకాలపై ప్రజలకు పాటల, మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సారధి కళాకారులు రమేష్ రావు, మహేందర్, ఐండ్ల రాము, విట్టల్ రెడ్డి, నాగరాజు, దివ్య, ప్రశాంత్ రెడ్డి, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# చేపల వేట కోసం వెళ్లి పీర్ల వాగులో వ్యక్తి గల్లంతు.

## మృతుదేహం లభ్యం

బీర్కూర్, సెప్టెంబర్ 04, సూర్య మేజర్ న్యూస్

నాలుగు రోజుల క్రితం బీర్కూర్ శివారులోని పీర్ల వాగులో చేపలు పట్టడానికి వెళ్లి ఓ వ్యక్తి గల్లంతైన ఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే బీర్కూర్ గ్రామానికి చెందిన సైదా బోయి చేపలు పట్టుకుంటూ కుటుంబాన్ని పోషించు కుంటూ వస్తున్నారు. నాలుగు రోజులు క్రితం చేపలు పట్టడానికి బీర్కూర్ శివారులోని పీర్ల వాగులోకి వెళ్లి గల్లంతయ్యాడు. చేపల కోసం వెళ్లి వస్తారేమో అని ఎదురుచూసిన కుటుంబ సభ్యులకు బుధవారం పీర్ల వాగు లో సైదాబోయి మృతదేహం కని పించింది. ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందిం చడంతో ఎస్సై రాజశేఖర్ సంఘ టన స్థలానికి చేరుకొని వాగులో నుంచి మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.



# సీజనల్ వ్యాధులపై ఇంటింటి సర్వే చేయాలి.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి చంద్రశేఖర్

కామారెడ్డి, సూర్య మెజార్ న్యూస్, సెప్టెంబర్ 04

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో వీటిపై ఇంటికి సర్వే చేయాలని జిల్లా వైద్యాధిక శాఖ అధికారి అధికారి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., సీజనల్ డిసీజెస్ అనుబంధంగా స్ప్రేస్, ఆంటీ లార్వా, ఫాగింగ్, నీటి నిల్వ ఉన్నచోట చిన్న చిన్న మురికిగుంటలలో ఆయిల్ బాల్స్ వేయడం యధావిధిగా కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. నాణ్యత గల వైద్య సేవలు అందించాలని అన్నారు. వైద్య సిబ్బంది హెడ్ క్వార్టర్స్ లో ఉండాలనే ఆదేశించారు.

